క్లుప్తంగా

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవుదినం కావడంతో పాటు పలు శుభకార్యాలు ఉండటంతో అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ క్యూ లైన్లు, పరిసరాలు కిక్కిరిశాయి. వేకువజాము నుంచే భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నా రు. భక్తులు మధ్యాహ్న సమయంతో మునేరు అవతల మామిడి తోటల్లో సేదతీరారు.

6నుంచి మాలధారణలు ప్రారంభం



తిరుమలగిరి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్య క్షేత్రం వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి వారి మాలధారణ కార్యక్రమం ఈనెల ఆరోతేదీ నుంచి 13వతేదీ వరకు జరుగుతుందని ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తెలిపారు. స్వామివారి మాలధారణకు సంబంధించి గోడప త్రికను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 22న దీక్షా స్వాముల ఇరుముడి కార్యక్రమం ఉంటుం దని వివరించారు. ఆలయ ప్రధానార్చకుడు తిరు నగరి రామకృష్ణమాచార్యులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

216 మందికి వైద్యపరీక్షలు



నందిగామ: సత్య సాయి సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని లింగాలపాడులో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వ హించారు. ఈశిబిరంలో పదిమంది వైద్యులు పాల్గొని 216మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సత్యసాయి సేవాసమితి నిర్వాహకుడు యు.వాసుదేవరావు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం ఉత్త ర్వుల మేరకు జగ్గయ్యపేట పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్నులు, ఖాళీ స్థలం పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ అవకాశం కల్పించినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆది వారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాలకు సంబంధించి పన్ను బకాయిలు ఉన్నవారు ఈనెల 31వ తేదీలోగా పూర్తిగా చెల్లిస్తే వడ్డీ మాఫీ అవుతుందని వివరించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.

మహిళను వేధించిన వ్యక్తిపై కేసు

ఇబ్రహీంపట్నం: ఓ మహిళను వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదుచే శారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఫెర్రీ డౌన్‌కు చెందిన ఓ గృహిణి స్థానిక వెయిట్ లాస్ సంస్థలో కొంతకాలం పనిచేసింది. ఆ సమ యంలో అక్కడే పనిచేస్తున్న డేరంగుల రాజేష్‌తో చనువుగా మాట్లాడేది. ఈమధ్య కాలంలో వ్యక్తి గత కారణాలతో ఉద్యోగం మానేసింది. తనతో ఫోన్‌లో మాట్లాడటం లేదని డేరంగుల రాజేష్ మహిళ వెంటపడి వేధించడం మొదలు పెట్టాడు. అతని చేష్టలు తట్టుకోలేక ఫిబ్రవరి 28న పోలీసు లకు ఫిర్యాదు చేసింది. ఎస్‌ఐ బి.అనూష విచారణలో నిందితుడు మహిళలను వేధించడం రుజువు కావడంతో శనివారం రాత్రి కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ అనూష ఒక ప్రకటనలో తెలిపారు.

నేరాలకు పాల్పడితే జైలే

తిరువూరు: ఎన్నికల సమయంలో ఎటువంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్‌ఐ సత్యనారాయణ రౌడీషీటర్లను హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషనులో పాత నేరస్తులు, రౌడీషీటర్లకు కౌన్సె లింగ్ ఇచ్చారు. గతంలో నేరస్తులుగా ముద్రపడిన వారి కదలికలపై పోలీసు నిఘా ఉం టుందని, మళ్లీ నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే..

గంపలగూడెం: తోటమూల జీవీ అకాడమీ, విశిష్ట జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఆది వారం మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెం ట్‌టెస్ట్‌లో గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో మార్కులు సాధిం చారు. విజేతలైన కే హారిణి, పీ లిఖిత, కే ఈశ్వర్ లకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలతో పాటుగా మెమెంటోలను జీవీ అకాడమీ ప్రతిని ధులు అందజేశారు. ఊటుకూరు జీవీ సిద్ధార్థ, తోటమూల సరస్వతీ విద్యాలయాల ప్రిన్సిపాల్స్ చెరుకూరి కృష్ణారావు, డీ శ్రీనివాసరావు, ఎన్ కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

పల్స్ పోలియో ఆవశ్యకతను గుర్తించాలన్న విప్ ఉదయభాను



పేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా చిన్నారులకు ఆరోగ్యవంతమైన నిండు జీవితాన్ని ప్రసాదించవచ్చని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పేటలోని పులిచింతల ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాన్ని ఆయన సందర్శించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లా డుతూ చిన్నారులకు మనం వేయించే రెండు పోలియో చుక్కలే, వారికి నూరేళ్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారం భమైన ఈ పల్స్ పోలియో కార్యక్రమం మూడు రోజు లపాటు జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్ల లకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. నేడు తల్లిదండ్రులు చూపించే బాధ్యత రేపటి మీ పిల్లల భవిష్యత్‌కు భద్రతగా మారుతుంద న్నారు. నియోజకవర్గంలో ఐదేళ్లలోపు చిన్నారులంద రికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని వైద్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరి బాబు, పఠాన్ అక్బర్‌ఖాన్, తుమ్మల నాగమణి, వైద్యా ధికారి నాగరాణి, వైద్యులు వాసంతి,అనూష, షైల, హెల్త్ విజిటర్ జానకి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

4280 మందికి పోలియో చుక్కలు..

జగ్గయ్యపేట పట్టణంలో మొత్తం 4,344మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 4,280మందికి(98 శాతం) మందికి చుక్కలు వేసినట్లు ప్రభుత్వాస్పత్రిలోని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ నాగరాణి తెలిపారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : పోలియో మహమ్మారి బారినుంచి చిన్నా రులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, ఎంపీపీ కొలుసు రమాదేవి పిలుపునిచ్చారు. వత్సవాయిలో ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాలను ఆది వారం వారు సందర్శించి చిన్నారులకు పోలియో చు క్కలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు పోలియో బారినుంచి రక్షించేందుకు ప్రభు త్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మండలం లో 95శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు సుష్మా ప్రియదర్శిని, హర్షి దాబేగం తెలిపారు. 100శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మిగి లినవారికి కూడా సోమవారం పోలియోచుక్కలు వేస్తామని వివరించారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: మండలంలో ఆదివారం నిర్వహిం చిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 99శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి పి.ఇందిర తెలిపారు. మండలంలో మొత్తం 3,546 మంది పిల్లలు ఉండగా, 28 పోలింగ్ కేం ద్రాలతోపాటు ఓ మొబైల్ టీమ్‌ను ఏర్పా టు చేసి 3197మంది చిన్నారులకు పోలి యో చుక్కలు వేసినట్లు వివరించారు. పెను గంచిప్రోలులో పల్స్ పోలియో కార్యక్రమా న్ని సర్పంచి వేల్పుల పద్మకుమారి ప్రారం భించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.



కీసరలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు సీత



పెండ్యాలలో పోలియోచుక్కలు వేస్తున్న ఎంపీపీ మలక్‌బషీర్

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ అన్నారు. మండలంలోని పెండ్యాలలో చిన్నారులకు ఆదివారం ఆయన పోలియో చుక్కలు వేశారు. పిల్ల లకు జలుబు, దగ్గు, జ్వరం వంటి అనారోగ్య సమస్య లతో బాధపడుతున్న కూడా పోలియో చుక్కల మం దు వేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కంచికచర్లలో సర్పంచి వేల్పుల సునీత, పరిటాలలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, కీసరలో పేరం నర్సమ్మ, గండేపల్లిలో బొక్కా రవికుమార్, బత్తి నపాడులో జంగా సంతోషరావు, చెవిటికల్లులో బుడ్డి విజయలక్ష్మి కొత్తపేటలో ప్రత్తిపాటి సునీత, వేములప ల్లిలో ఉయ్యూరు అనుమాయమ్మ, ఎస్.అమరవరం లో కోదాటి సీతారాం, మోగులూరులో షేక్ మొయి ద్దీన్‌బీ పల్స్‌పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నా రులకు పోలియో చుక్కలు వేశారు. కంచికచర్ల పీహె చ్‌సీ పరిధిలో 3,623మంది చిన్నారులకు చుక్కలు వేయాల్సి లక్ష్యం ఉండగా 3,623మందికి చుక్కలు వేశామని డాక్టర్ కె.మధురిమ తెలిపారు. పెండ్యాల పీహెచ్‌సీ పరిధిలో 1,933మంది చిన్నారులకు పోలి యో చుక్కలు వేయాల్సి ఉండగా 1,907మందికి వేయ టం జరిగిందని వైద్యులు డాక్టర్ జెస్సీ లివింగ్ ఫెయిత్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: నియోజకవర్గ వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంత మైంది. నియోజకవర్గంలో 21,841మంది చిన్నారు లకుగాను వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది 21,640మందికి పోలియో చుక్కలు వేశారు. నియోజకవర్గంలో 98.6శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నందిగామ మండలం లో గోళ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 5,152 మంది చిన్నారులకు గాను 5,090మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ రవికుమార్ తెలిపారు. లింగాలపాడు పీహెచ్‌సీ పరిధిలో 3,302మంది చిన్నారులకుగాను 3,242మంది పోలియో చుక్కలు వేశామని డాక్టర్ బేబిరాణి వివ రించారు. మిగిలిన వారికి సోమ, మంగళవారాల్లో తమ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని వైద్యాధికారులు తెలిపారు. వ్యవసాయ భూములు, ఇటుక బట్టీల వద్ద నివాసం ఉండేవారి వద్దకు కూడా వైద్యసిబ్బంది వెళ్లి అక్కడ ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



పెద్దాపురంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మి

జగ్గయ్యపేట మండలంలో..

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలోని 19 సచివా లయాల పరిధిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం 98శాతం పూర్తయినట్లు వైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలో 6,770 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు వెంక ట్రావ్, అలివేలు, లక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అదే విధంగా చిల్లకల్లులోని అంగనవాడీ కేంద్రాల్లోని పల్స్ పోలియో కేంద్రాలను ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీభార్గవి సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు : పోలియో రహిత సమాజ నిర్మా ణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి పిలుపునిచ్చారు. మండలం లోని పెద్దాపురం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆమె సదర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్ర మంలో సర్పంచి నిప్పులవల్లి శాంతమ్మ, ఉప సర్పంచి బవిరిశెట్టి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనా రాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా జయంతి గ్రామంలో నిర్వహించిన పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచి మారపాక మహాలక్ష్మి ప్రారంభించారు. కార్యక్ర మంలో నాయకులు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, జంగా కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జుజ్జూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో షేక్ కార్పొ రేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచి రమా వత్ కోటి, ఉపసర్పంచి పసుపులేటి సాయి బాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



కంచల గ్రామం ఇటుక బట్టీల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ బేబిరాణి



గండేపల్లిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచి బొక్కా రవికుమార్



జయంతిపురం ఇటుక బట్టీల వద్ద చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి అనిల్‌కుమార్



చిల్లకల్లు అంగనవాడీలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యసిబ్బంది



కంచికచర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి కె.మధురిమ



వత్సవాయిలో పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి



పెనగంచిప్రోలులో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచి వేల్పుల పద్మకుమారి



క్రిస్టియన్‌పేటలో పోలియో చుక్కలు వేస్తున్న 26వ వార్డు కౌన్సిలర్ పాకలపాటి సుందరమ్మదేవిడ్



కంచికచర్లలో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచి వేల్పుల సునీత



జగ్గయ్యపేటలోని సీతారామపురంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి నాగరాణి

95శాతం పింఛన్ల పంపిణీ

పెనుగంచిప్రోలు: మండలంలో ఆదివారం మూడో రోజుకు సామాజిక పింఛన్ల పంపిణీ 95శాతం పూర్త యినట్లు ఎంపీడీవో శ్రీహర్షసాయి తెలిపారు. వలం టీర్లు, సచివాలయ సిబ్బంది తెల్లవారుజాము నుం చే పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పింఛన్లు లబ్ధిదా రులకు అందిస్తోందన్నారు. పెనుగంచిప్రోలు సచి వాలయం-3కి చెందిన వలంటీర్ కొమ్మినేని సందీప్, మంగళగిరిలోని ఎయిమ్స్‌లో చికిత్సపొం దుతున్న గ్రామానికి చెందిన లబ్ధిదారు గూడెల్లి ఈశ్వరమ్మకు రూ.3 వేలు పింఛన్ అందించారు. దీంతో ఈశ్వరమ్మ కుటుంబసభ్యులతో పాటు గ్రామస్తులు వలంటీర్‌ను అభినందించారు.



మంగళగిరిలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఈశ్వరమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ సందీప్

రాష్ట్రంలో జనరంజక పాలన



మాగల్లులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న విప్ ఉదయభాను



మహిళలకు ఇళ్లపట్టాలు అందజేస్తున్న విప్ ఉదయభాను, కొమ్మినేని రవిశంకర్

నందిగామ: రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగు తోందని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామి నేని ఉదయభాను అన్నారు. నందిగామ మండలం, జగ్గయ్యపేట నియోజకవర్గపరిధిలోని మాగల్లు గ్రా మంలో రూ 24.50 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ఆదివారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా విప్ ఉదయభాను మాట్లా డుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రాన్ని అభివృ ద్ధి చేయడంతోపాటు పేదవారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ప్ర జలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలకు రిజిస్ట్రేషన్ చేసిన జగనన్న ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు.

104మందికి కుట్టుమిషన్లు పంపిణీ..

గ్రామానికి చెందిన 104మంది మహిళలకు కేడీసీసీ బ్యాంకు, సహకార బ్యాంకు సహకారంతో రూ.12లక్షల విలువగల కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. గ్రామంలో సహకార బ్యాంక్ ఏర్పాటు చేసి 100ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో షేర్‌హోల్డర్లుగా ఉన్న 600 మంది రైతులకు రూ.28లక్షలను డివిడెండ్‌గా అందజేశారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మాగల్లు సర్పంచి గుంటి ఆశాజ్యోతి, ఎం పీటీసీ సభ్యురాలు కె.శోభారాణి, శ్రీనివాసరావు, దేవినేని రామారావు, నాగేశ్వరరావు, కనగాల వెంకటే శ్వరరావు, తోట నరేష్, చెరుకూరి రమేష్, నాదెండ్ల నాని, కొలకలూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కరాటేలో సత్తాచాటిన విద్యార్థులు

పెనమలూరు: జాతీయ కరాటే పోటీల్లో జిల్లాకు చెం దిన క్రీడాకారులు సత్తా చాటారు. సుమన్ షూటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఏపీ చీఫ్ ఎస్.దుర్గారావు ఆదివారం వివరాలు వెల్లడించారు. చిలకలూరుపేటలో ఆదివా రం జాతీయ కరాటే పోటీలు నిర్వహించారన్నారు. కృ ష్ణాజిల్లా నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న బి.లక్ష్మణ్ నాగ శ్రీనివాస్, ఎండీ నిజాముద్దీన్, దేవిశంకర్, ఎండీ ని యమతుల్లా, కార్తిక్‌సాయి బంగారు పతకాలు గెలిచా రన్నారు. ఆరీఫ్, ఆర్.ప్రభుకిరణ్‌రెడ్డి, పి.గణేష్ వెంకట సాయి, ఎండీ యూసుఫ్‌కు రజత పతకాలు వచ్చాయి. జి.తేజస్విని, ఎన్వీ.మురళి, ధరణి దుర్గాదేవిలకు కాం స్య పతకాలు వచ్చాయని దుర్గారావు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో 27 కుటుంబాల చేరిక



చిల్లకల్లు యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి జగనన్న పాల నకు ఆకర్షితులై ఎంతోమంది టీడీపీని వీడి వైఎస్సా ర్ సీపీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలం చిల్ల కల్లు గ్రామానికి చెందిన 13కుటుంబాలకు చెందిన యువకులు ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీ లోకి చేరారు. గ్రామానికి చెందిన న్యాయవాది శివ రాత్రి పృథ్వీరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన వీరికి ఎమ్మెల్యే ఉదయభాను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో తాళ్లూరి గోపి, గుంజ భార్గవ్, షేక్ జాకీర్, ఇరుగు కిరణ్‌కుమార్, బత్తుల భానుప్రసాద్, పల్లపు గోపి, బత్తుల నాగరాజు, చాట్ల నందకిషోర్, బత్తుల నరేంద్ర, శీలం అనిల్, గుంజ అనిల్, గుంజ సాయి, బత్తుల ప్రసాద్ తదితరులు ఉన్నారు. పార్టీలోకి చేరిన వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఉద యభాను పేర్కొన్నారు.

మాగల్లులో 14 కుటుంబాలు..

నందిగామ: మండలంలోని ఏటిపట్టు గ్రామమైన మాగల్లులో 14కుటుంబాలవారు టీడీపీని వీడి ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. విప్ ఉదయ భాను వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మాగల్లు సర్పంచి గుంటి ఆశా జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు కే శోభారాణి, ఏటిపట్టు గ్రామాల నాయకులు శ్రీనివాసరావు, దేవినేని రామా రావు, నాగేశ్వరరావు, కనగాల వెంకటేశ్వరరావు, తోట నరేష్, చెరుకూరి రమేష్, నాదెండ్ల నాని, కొలకలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సీఐఎస్ఎఫ్ బృందాల కేటాయింపు



ఇబ్రహీంపట్నంలో సీఐఎస్ఎఫ్ బృందంతో మాట్లాడుతున్న కమాండెంట్ హిమాన్ష్

ఇబ్రహీంపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో కేంద్ర సీఐఎస్ఎఫ్ నుంచి 100 మంది సభ్యు లను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు కేటాయిం చారు. విజయవాడ కమి షనరేట్ పశ్చిమ డివిజన్ పరిధిలో వీరు ఎన్నికల విధులు నిర్వహిస్తారు. స్టేషన్‌కు చేరిన కేంద్ర బృం దాలకు ఆడిటోరియం వద్ద ఆదివారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సీఐఎస్ఎఫ్ కమాం డెంట్ హిమాన్ష్, సీఐ ఎం.సత్యన్నారాయణ ఎన్నికల విధులపై అవగాహన కల్పిం చారు. బందోబస్తులో భాగంగా భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్..

స్టేషన్ పరిధిలోని రౌడీ, సస్పెక్ట్ షీటర్లు, గంజాయి విక్రయదారులకు డీసీపీ కృష్ణ కాంత్‌పాటిల్, ఏసీపీ మురళీకృష్ణారెడ్డి ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతిభద్ర లకు విఘాతం కలుగకుండా సమాజంలో జీవనం సాగించాలని సూచించారు. ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు స్పందన కార్యక్రమం

నందిగామ: స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆర్డీవో రవీంద్రరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహి స్తోందని వివరించారు. స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోరారు.

స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ పోస్టర్ విడుదల

మైలవరం: విజయవాడలో ఏర్పాటు చేసిన స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ జాతికి అంకితం చేసిన సం దర్భాన్ని పురస్కరించుకుని మైలవరం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు కార్యాలయంలో ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో రూ.404 కోట్ల వ్యయంతో నిర్మించిన 125 అడు గుల సామాజిక న్యాయ శిల్పం, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని జాతికి అంకితం చేసిన దళిత బాంధవుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు, ఏఎ ంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జే గంగాధరరావు, వైఎ స్సార్ సీపీ మైలవరం మండల అధ్యక్షుడు జి. వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.